ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

కలెక్టరేట్/ కార్పొరేషన్/ రాంనగర్/ ముకరంపుర/ కొత్తపల్లి/ హుజూరాబాద్ టౌన్/ చిగురుమామిడి/శంకరపట్నం/ సైదాపూర్/ కరీంనగర్ రూరల్/ గంగాధర/రామడుగు/ వీణవంక, నవంబర్ 26 : భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, రెవెన్యూ డివిజన్ అధికారి కె.మహేశ్వర్ జిల్లా అధికారులు, ఇతర సిబ్బందితో రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు అందరితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో అడిషనల్ డీసీపీ ఏఆర్ అనోక్ జయకుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చైతన్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని ముకరంపురలో గల ఆ సంఘం కార్యాలయంలో సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మనోహర స్వామి, రాజభాస్కర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం ద్వారా దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

కలెక్టరేట్‌లో అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీవో కే మహేశ్వర్

ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్టభద్రుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దయాల ఓంప్రకాశ్.. ప్రపంచ దేశాల్లోని అన్ని రాజ్యాంగాల్లో కెల్లా భారత రాజ్యాంగం గొప్పదని కొనియాడారు. కోర్టు సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి రైతు సంఘాల సమాఖ్య జాతీయాధ్యక్షుడు పోలాడి రామారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ రమేశ్ బాబు రాజ్యాంగ పీఠికపై విద్యుత్తు ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. నగరంలోని అంబేద్కర్ విగ్రహానికి డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (దిశ) మాజీ సభ్యుడు జానపట్ల స్వామి ఘన నివాళులర్పించారు. రేకుర్తిలోని ఢిల్లీ డిఫెన్స్ కాలేజీలో యువతరం యూత్ ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన అధికారి వెంకట రాంబాబు హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల చైర్మన్ కొత్త సతీశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, యువజన సంఘాల నాయకులు తొర్తి శ్రీనివాస్, నక్క ప్రమోద్, సాయి, అధ్యాపకులు పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో దక్షిణ భారతదేశంలో ఎత్తయిన భారత రాజ్యాంగ స్తంభ చిహ్నం వద్ద ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేశ్ ఆధ్వర్యంలో నాయకులు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే సైదాపూర్, శంకరపట్నం కరీంనగర్ రూరల్, గంగాధర, రామడుగు, వీణవంక మండలాల్లో వివిధ పాఠశాలల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్: ఎంజేపీ పాఠశాలకు వెళ్లే రోడ్డు పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్/ గన్నేరువరం/ మానకొండూర్ రూరల్/ శంకరపట్నం, నవంబర్ 26: ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా తిమ్మాపూర్ మండల కేంద్రంలో రూ.60లక్షల నిధులతో చేపట్టనున్న ఎంజేపీ పాఠశాలకు వెళ్లే రోడ్డు, మహాత్మానగర్‌లో రూ.22లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అల్గునూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గన్నేరువరం మండలం గుండ్లపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, చొక్కారావుపల్లిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్డి, ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. మానకొండూర్ మండలం రాఘవాపూర్‌లో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టనున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులతో పాటు అధికారులు ఉన్నారు. శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం రాత్రి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చింతగుట్ట గ్రామంలో సీసీ రోడ్డు పనులకు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, తాడికల్ గ్రామంలో సీసీ రోడ్లకు, అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు, చింతలపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. కాగా, తాడికల్ గ్రామంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేసే సమయంలో కరెంటు లేకపోవడంతో ఎమ్మెల్యే కారు హెడ్ లైట్ సహాయంతో కార్యక్రమం నిర్వహించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే సత్యం

చాకుంట గ్రామంలో పలు అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని కలెక్టర్‌తో కలిసి ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి/రామడుగు/గంగాధర, నవంబర్ 26: చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం చొప్పదండి మండలంలోని చాకుంట గ్రామంలో రూ. 20 లక్షలతో చేపట్టనున్న గ్రామ పంచాయతీ భవనం, రూ. 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల పనులకు కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో పాటు తహసీల్దార్, ఎంపీడీవో, ఇతర అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే రామడుగు మండలం వన్నారం గ్రామంలో రూ. 20లక్షలతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం, రూ.20 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో గోపాల్‌రావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బొమ్మరవేణి తిరుమల, కొక్కెరకుంట సింగిల్‌విండో చైర్మన్ వొంటెల మురళీకృష్ణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి అనిల్ ప్రకాశ్, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీశ్, సర్పంచుల ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల అంజనీప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే, గంగాధర మండల కేంద్రంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఇక్కడ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజితా శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు పాల్గొన్నారు. మధురానగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పత్తికుంటపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు బుక్స్, యూనిఫాంను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్

కలెక్టరేట్, నవంబర్ 26: జిల్లాలో వానకాలం ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ప్రజాపాలన ఉత్సవాలపై మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు

కలెక్టరేట్, నవంబర్ 26: ఎలక్ట్రానిక్ వోటింగ్ యంత్రాలు టాంపరింగ్‌కు గురవుతున్నాయంటూ కొంతమంది వేసిన పిటీషన్లపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించినట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈవీఎంల టాంపరింగ్ అసాధ్యమని వ్యాఖ్యానించినట్లు మంగళవారం ఓ ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

చిగురుమామిడి, నవంబర్ 26: సీఎం రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావడంలో జాప్యం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ విమర్శించారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ అమలు కోసం అవసరమైతే పోరాటాలకు మాదిగలు సిద్ధం కావాలన్నారు. అనంతరం మండల కమిటీలు ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడిగా రామంచ దొబ్బల బాబు, ఎంఎస్పీ మండలాధ్యక్షుడిగా మట్టెల లక్ష్మణ్ ఎన్నికైనట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ తెలిపారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

కమాన్‌చౌరస్తా, నవంబర్ 26 : గురుకులాలు, కేజీబీవీల్లోని సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జిల్లా ఉపాధ్యక్షుడు ఇషాక్ అధ్యక్షతన మంకమ్మ తోటలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడారు. ఇక్కడ నాయకులు శ్రీజ, భోగేశ్వర్, సందేశ్, తరుణ్, సన్నీ, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వర్గీస్ కురియన్ జయంతి

కురియన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఐడీఏ చైర్మన్, డెయిరీ ప్రతినిధులు

కార్పొరేషన్, నవంబర్ 26 : వర్గీస్ కురియన్ 103 జయంతి సందర్భంగా 'నేషనల్ మిల్క్ డే' కార్యక్రమాన్ని మంగళవారం కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో డెయిరీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడీఏ తెలంగాణ చైర్మన్, కరీంనగర్ డెయిరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్‌రావు కురియన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, దేశంలో పాల వెల్లువ పథకానికి రూపకల్పన చేసి ఎన్నో రాష్ట్రాల్లో పాల ఉత్పత్తులను పెంచిన వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ వద్ద వాకర్స్, స్కూల్ విద్యార్థులకు, అంధ పాఠశాల విద్యార్థులకు వేడిపాలు, ఉస్మానియా బిస్కెట్లు పంపిణీ చేశారు. అలాగే కరీంనగర్ డెయిరీ పాలు, పాల ఉత్పత్తుల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జగిత్యాలలోని సంగంపల్లికి చెందిన పూదరి గంగవ్వకు ఐడీఏ నుంచి బెస్ట్ ఉమెన్ ప్రొడ్యూసర్ అవార్డు కింద రూ.10 వేల నగదు, జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో ఐడీఏ వైస్ చైర్మన్ సాంబమూర్తి, జనరల్ సెక్రటరీ బాలకృష్ణారెడ్డి, ట్రెజరర్ లక్ష్మారెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు కృష్ణారెడ్డి, కరీంనగర్ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ పి. శంకర్‌రెడ్డి, బెయిప్ రాష్ట్ర అధికారి హేమంత్, డెయిరీ డైరెక్టర్లు ఎం.ప్రభాకర్‌రావు, కె.సూర్యారావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

3 నుంచి హోటల్ మేనేజ్‌మెంట్ పరీక్షలు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 26: శాతవాహన యూనివర్సిటీ పరిధిలో హోటల్ మేనేజ్‌మెంట్ మూడో సెమిస్టర్ పరీక్షలు డిసెంబర్ 3నుంచి 10వ తేదీ వరకు కొనసాగుతాయని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ కళాశాలను పరీక్ష కేంద్రంగా కేటాయించినట్లు తెలిపారు.

దీక్షా దివస్ వేదికకు స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న గంగుల, రసమయి, కౌశిక్ రెడ్డి, మేయర్, తదితరులు

తిమ్మాపూర్, నవంబర్ 26: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివాస్ కార్యక్రమ నిర్వహణకు బీఆర్ఎస్ నేతలు మంగళవారం సాయంత్రం తిమ్మాపూర్ మండలం అలుగునూర్, సదాశివ పల్లి గ్రామాల శివారుల్లో పరిశీలించారు. ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు తదితరులు పలుచోట్ల స్థలాలను పరిశీలించారు. అంతకుముందు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైదరాబాద్ నుంచి అలుగునూర్ వెళ్తుండగా తిమ్మాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఘనంగా సత్కరించారు. పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'దీక్షా దివస్'ను విజయవంతం చేయండి

మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 26: ఈనెల 29న కరీంనగర్ అలుగునూర్‌లో జరుగనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన తన గృహంలో దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం నుంచి 5 వేల మంది నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

దీక్షా దివస్ సన్నాహక సమావేశానికి తరలిన నాయకులు

చిగురుమామిడి, నవంబర్ 26: కరీంనగర్‌లోని పద్మనాయక కల్యాణ మండపంలో బీఆర్ఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివస్ సన్నాహక సమావేశానికి మండలం నుంచి పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఇందులో జిల్లా నాయకుడు సాంబారి కొమురయ్య, మాజీ సర్పంచులు సన్నిల్ల వెంకటేశం, బెజ్జంకి లక్ష్మణ్, బోయిని శ్రీనివాస్, మండల నాయకులు పెనుకుల తిరుపతి, బెజ్జంకి రాంబాబు, ఎండీ సర్దార్ పాషా, ముక్కెర సదానందం, నాగేల్లి రాజిరెడ్డి, కల్వల సంపత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడాలి

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 26: దేశానికి దిక్సూచి లాంటి రాజ్యాంగ ఔన్నత్యాన్ని పౌరులంతా కాపాడాలని హుజూరాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి పాలడుగు ఆలేఖ్య అన్నారు. మంగళవారం హుజూరాబాద్ కోర్ట్ ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. దేశంలోని ప్రజలందరి మధ్య రాజకీయ, ఆర్థిక, సామాజిక సమానత్వం సాధించడం కోసం భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రచించారని తెలిపారు. కార్యక్రమంలో మొదటి అడిషనల్ కోర్టు మెజిస్ట్రేట్ పద్మసాయి శ్రీ, రెండో అడిషనల్ మెజిస్ట్రేట్ జి.స్వాతి, ఏజీపీ గుర్రం శ్రీనివాస్ గౌడ్, బార్ అసోసియేషన్ కార్యదర్శి మట్టెల తిరుపతి, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడాపోటీలకు అల్ఫోర్స్ విద్యార్థులు

జాతీయస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి

రామడుగు, నవంబర్26 : గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు వంశిక, శ్రీహర్ష జాతీయస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఈ నెల 28 నుంచి 30 వరకు బీహార్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి షూటింగ్‌బాల్ పోటీల్లో వంశిక, శ్రీహర్ష పాల్గొంటారన్నారు. కాగా, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మంగళవారం అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఇక్కడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

టీఎన్జీవో ఉద్యోగులందరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలి

కొత్తపల్లి, నవంబర్ 26 : తెలంగాణ ఎన్జీవో ఉద్యోగులందరూ విధిగా టీఎన్జీవో యూనియన్‌లో సభ్యత్వం తీసుకోవాలని జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి సూచించారు. మంగళవారం వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగులు వారి కార్యాలయం వద్ద జరిగిన సభ్యత్వ నమోదులో భాగంగా పెద్ద సంఖ్యలో టీఎన్జీవోలో సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, వాణిజ్య పన్నుల శాఖ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుంటి భిక్షపతి, సలావుద్దీన్, శంకర్ యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, అనిల్ కుమార్, రాజేశ్వరరావు, సునీత, కృష్ణవేణి, గంగా, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన తహసీల్దార్ చొరవ.. తిరిగి బడిలో చేరిన విద్యార్థినులు

మానకొండూర్, నవంబర్ 26: మండల కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన దివ్య, అనూష, రామలక్ష్మి మానకొండూర్ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతూ మధ్యలోనే పాఠశాలకు రావడం మానేశారు. విద్యార్థినులు బడి మానేసిన విషయం తెలుసుకున్న తహసీల్దార్ రాజేశ్వరి మండల విద్యాశాఖ అధికారి ఎం మధుసూదనాచారితో కలిసి మూడు రోజుల క్రితం వారి ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. చదువు ప్రాముఖ్యతను వివరించడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను మంగళవారం నుంచి తిరిగి పాఠశాలకు పంపించారు. చాలా రోజులుగా బడి మానేసిన విద్యార్థినులు తిరిగి పాఠశాలకు రావడంతో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తహసీల్దార్ రాజేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యమకారుల పాదయాత్రను విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, నవంబర్ 26: నగరంలోని తెలంగాణ అమర వీరుల స్తూపం నుంచి వేములవాడ వరకు తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కుమార స్వామి పిలుపునిచ్చారు. నగరంలోని ప్రెస్ భవనంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ, బుధవారం ఉదయం పది గంటలకు పాదయాత్ర ప్రారంభంవుతుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

'మానేరు'లో ఆకట్టుకున్న కేక్ డే వేడుకలు

కొత్తపల్లి, నవంబర్ 26 : కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థల్లో మంగళవారం కేక్ దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణను బెలూన్లతో ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా మానేరు విద్యా సంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి విద్యార్థులతో కలిసి కేకులను కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డితో పాటు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో వాణీనికేతన్ విద్యార్థుల ప్రతిభ

కొత్తపల్లి, నవంబర్ 26 : జిల్లా కేంద్రంలోని డా. బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన అఖిల భారత కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక వాణీనికేతన్ ఇంగ్లిషు మీడియం విద్యార్థులు ఎం ప్రసన్నకుమార్, ఎం శృతి, ఎం వైష్ణవి ప్రతిభ చూపి బంగారు, వెండి పతకాలు సాధించారు. అలాగే, ఎం వైష్ణవి ఈ పోటీల్లో రన్నరప్‌గా నిలిచి రూ.10వేల నగదు బహుమతి అందుకున్నది. మంగళవారం విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ రేణుక, ప్రధానోపాధ్యాయుడు కోట లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థుల అవగాహన ర్యాలీ

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 26: పట్టణంలో శ్రీ చైతన్య కరిక్యులం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కాకతీయ పాఠశాల విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌పై మంగళవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ సీఐ జి. తిరుమల్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, ట్రాఫిక్ రూల్స్ పాటించని వారికి విద్యార్థులతో గులాబీలు అందిస్తూ.. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం రాజు, డీన్ మంద శ్రీనివాస్, ప్రిన్సిపల్ సందీప్ కుమార్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Nandelli Laxmi Rani W/o. Ramchander rao,(old Name) H.No. 2-8-49/1, Autonagar Sircilla Town & Mandal,Rajanna Sircilla Dist. My Name Was changed to Nandelli Laxmi W/o. RamchanderRao (New Name) NTK-335466

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189

సన్నాహక సభ సక్సెస్

కరీంనగర్‌లోని పద్మనాయక కల్యాణ మండపంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివస్ సన్నాహక సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు

రేకుల షెడ్డును ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 26: పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద గల పాటిమీద ఆంజనేయ స్వామి సహిత సరస్వతీ మాత ఆలయం ఎదుట భక్తుల సౌకర్యం కోసం ఎస్పీఆర్ విద్యాసంస్థల అధినేత జగన్ విరాళంతో నిర్మించిన రేకుల షెడ్డును మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు ఉపయోగపడే కార్యక్రమాన్ని చేపట్టినందుకు జగన్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు నాయకుల